



గద్దగుండులింగడు–
కాకిమూక రామిగాడు–
నెమలికంటి యెంకడు–
గూడెంలో యెద్దుల్లాకెదిని యేనుబోతుల్లా కిందిరిగెయెదవ నా కొడుకులు–
ఈల్ల ముగ్గురికి రత్తాలుమీద కన్ను బడ్డది–
రత్తాలంటే "రతనమే"
కోయదొర సేతిలోని విల్లుస్వంటిదాని ఒల్లు ఒంపు–

గుట్టమీది సెట్టుమీద కూకొని మగపిట్టకేకన్ను గొట్టె ఆడలవంకి పిట్టస్వంటి దానికల్లు మెరమెర సింగమస్వంటి దాని తెలుపు–
కంపు గొట్టె ఆ కోయగూడెంలో బురదలో బుట్టిన కలువ పువ్వులాకె మహోయింపుగ–
ఆకసంలోనే ఇంద్రధనస్సులాకె వుంటుంది.
రత్తాలు జింకస్వంటి అందమైన వంక సూపులకు–
పాలపిట్ట రంగుతో పొంగిజారైన దాని దొర వయసుకు–అంతా గుటకలు మింగేవాల్లె–
గూడానికింతకు పొన్నులాకె సన్నగా మెరిసే దాని తనువుమీదే కన్ను కానీ !!
రత్తాలుకు మాతురం బండస్వంటి గద్దగుండు లింగడంటే ఓకర–
నల్లకాకి స్వంటికాకి మూకరామిగాడంటే అసగ్యం–

యెద్దుస్వంటి నెమిలికంటి యెంకడంటేమంట–
పగుడంలాకే–ఎఱ్ఱగ–బుర్రగ–సన్నగా మెరుపులాకె మెరిసె పగడాలంటేనే కానా పానం.
ఆ పానం రత్తాలు గుండెల్లో ఏనాటి నుండి గానం సేసిందంటే !!
సరిగ్గా బండలయ జాతరవాడు–గూడెం గూడెమంత దండిగ పండుగ సేసుకొని–
ఆయల్లటి జాతిర–
ఎదనిండ పులిసెర్మంతో–
తలంత తంగేడుపూలతో–
మొలంత ఆకులంములతో–
అలంకారం సేసుకొని
కడుపునిండ ఈతకల్లు–
గుండెనిండ యిప్పపూ సారా–
తాగి–
కోయగూడెంలోని పెట్టా పుంజులంత గలసి–
కాలికి గజ్జకట్టి–
కాలికమ్మోరికి దణ్ణంబెట్టి–
క్రాదేడుకు కండ్లతో మొక్కి–
కోయదొరకుసలాం గొట్టి–
ధగధగమండి పోయె కొరివి మంటల ఎలుగులో–
డిమింకి డిమింకిమని డప్పులు వాయిస్తుంటే–
మాగొప్ప తప్పెటలు తాలాలు తజతజ నిమకొడుతుంటే–

# గూడెంలోని కోయలు దాని పదంలోని రగస్యాన్ని తెలుసుకోలేక– పకపక పల్లికిలిస్తూ వుంటే !! గద్దగుండు లింగడు – కాకిమూక రామిగాడు – నెమిలికంటి యెంకడు – అసూయతో అరసి సచ్చేవోరు—

గూడెంలోని కోయలంతా–
కొండదేవత కాలికమ్మోరిముంగల–
కొండదేవుడు క్రాదేడు ముంగల–
కొండరాజు కోయ దొర ముంగల–
ఆడుతు–
పాడుతు–
యెగురుతు–వుండే
కొండ దేవత గొప్పతనాన్ని–
కొండదేవుని సల్లదనాన్ని–
కోయదొర వుడుకుదనాన్ని–
సేరంత కన్నులు–
సెట్టంత యెత్తు–
గుట్టంత బలం–
భూమంత కాంతి–
వున్న పగడలాల పదంగట్టి పాడుతుంటే?
రత్తాలు గుండె ప్రేమతో–
గుటా...గుటా...లటా..లటా..కొట్టుకుంటుంటే–
రత్తాలు పగడాలు సెయ్యి పుచ్చుకుని–
మా సంబరంగ–
అంబరమంత ఎత్తు యెగురుతు వుంటే–
గద్దగుండులింగడు–
కాకిమూక రామిగాడు
నెమిలికంటి యెంకడు–
తిప్పతాగి–
తుప్పతూలి–
సప్పబడి–
కుప్పలా కూలబడి–
పగడాలు పాడె పాటకు–
రత్తాలు ఆడె ఆటకు–
డప్పుల సప్పుడకు–
తప్పెటల తజతజకు–
ఆల్లతో సమానంగ ఆడలేక అలసిపోయి–
ఆయసంతో పుల్లగ పులిసిపోయి–
పాడలేక పడిపోయి–
కోయ దొరముందు సిన్నబోతే–!!
రత్తాలు ఆల్లను 'సేతగాని నాయాళ్ళ'అని తిట్టేసి–
కాల్లతో పట్టున తన్నేసి–
కొండదేవతకు మనస్సులోనే దణ్ణం గొట్టేసి–
పగడాలుమీద పానం బెట్టుకుంది.
రత్తాలు పగడాలుమీద మా సక్కగ–సిక్కగ–
పదంగట్టి...
"కుమ్మరిపురుగంటి వోడు–
నా మావ
కుళ్ళు పండిన గూడెమందు–
కల్లలెరుగని వోడు–
కపటమే లేనోడు–
కొండవి మదన–
గంధపు సెట్ట–

సెట్టంత యొత్తోడు–
గుట్టంత బలమోడు–
గొప్పలే సెబుతుంటె–
కొదువలేనివోడు."
అని పరవశంలో వశందప్పి పాడుతుంటే!!

గూడెంలోని కోయలు దాసి పదంలోని
రగస్యాన్ని తెలుసుకోలేక–
పకపక పల్లికిలిస్తూ–
గుట్టాల్లాకె సకిలిస్తూ వుంటే!!
గద్దగుండు లింగడు–
కాకిమూక రామిగాడు–
నెమలికంటి యెంకడు–
కటకటలాడుతు–
పల్లు పటపట కొరుకుతు–
అసూయతో అరసి సచ్చేవోరు–
"ఎట్టాగయినాసరే! రత్తాలును పగడాలుపాలు
కాకుండ సేయాలి. అడి ఆలు కాకుండ సూడాలి"

ఇది అల్ల ముగ్గురి బిగ్గరి ఆలోసన–

కాదు–

దురాలోసన–

ఈ దురాలోసనను గూడెం గూడెమంతా
వింపేసిండ్రు.
దాంతో గూడెం గూడెమంతా గుసగుసలతో
నిండిపోయింది.
రత్తాలు పగడాలుకలవాటని–
గద్దగుండు లింగడు–
కాకిమూక రామిగాడు–
నెమిలికంటి యెంకడు–
పసిగట్టుకుని–
ఈ యవారాన్నంతి మూటగట్టుకుని–
గూడానికంతా వూరకాకుల్లా పెకాసం సేసిండ్రు–
రత్తాలు పగడాలు వలలో పడటం
పిన్నతనమనిండ్రు–
కోయజాతికంతా సిన్నతనమనిండ్రు–
అప్పున యింకొకడిని మొగడిగా
కట్టేసుకొమ్మనిండ్రు–
గద్దగుండు లింగడు రత్తాలు తన సేయిబడితే
గట్టుమీద పుట్టతేనె నంత పట్టుకొచ్చి రోజూ
తాపిత్తానన్నాడు

కాకిమూక రామిగాడు రత్తాలు తనను కోరు
కుంటే రోజుకో అడవి పందిని సంపి తినసీకే
యినాంగ యిత్తానన్నాడు–

నెమలికంటె యెంకడు రత్తాలు తనను పెళ్లి
సేసుకుంటే వున్నోల్ల కొంపలన్ని దోసుకొచ్చి
రతనాలతో ముంచేత్తానన్నాడు–

రత్తాలు మాతురం తను మనసిచ్చి మెచ్చిన
పగడాలును దప్పితే యింకొగడిని మనువాడనంది.

బందస్వంటె దాని మొండితనానికి–



గూడెంలో కండలుదిరిగిన కులపెద్దలంతా-
గుమిగూడి-
గుడ్లెళ్ళజేసి-
గొంతు లావుజేసి-
గూడెం దొరముందు నిలేసి-
తగవు దీర్చమన్నారు !!

* * *

సెట్టంత కోయదొర-
గుట్టంతరాయి మీద-
బెబ్బులి లాకే గబ్బిగా కూకొని-
కండ్లెల్లబెట్టి-
పండ్లు బిగబట్టి-
యొద యెల్లబెట్టి-

"కుఱ్ఱు కొండన్న- కొండమీది యెంకన్న- కొండ దేవుడు కాదేడు- కొండదేవత కాలి కొమ్మోరు- దణ్ణాలు- దణ్ణాలు-" అని దణ్ణం బెట్టి-

బిఱ్ఱుగా గుఱ్ఱజేసి-
రత్తాలు నెగా దిగా సూసి-

"ఏమే పెట్టా- పెతి దినం పగడాలుతో సెట్టుల్లో- గుట్టల్లో- పుట్టల్లో- సెయ్యి సెయ్యి పుట్టె- దొంగతనంగా కులుకుతుః దావంటగందే- ఎన్నాల్సంది సాగుతుందే ఈ రంకు- బొంక కుండ సత్తెంజెప్పు" అంటూ కోయదొర అడవి పంది లాకే ఘుర్- ఘుర్- అనిండు

రత్తాలు కోయదొర అరుపులకు బంధూకు సప్పుడకు బెదిరిన జింకపిల్లలాకె ఒగీకింద-

కోయదొరతో గొంతుయిప్పి సెప్పనీకే సెనం ఒనికింది-

ఈ యవారమంత రచ్చకాడికొచ్చినాంక ఇక దాసి లాఫంలేదనుకొంది- ధయిర్యమంతా సాప లాకెసుట్టి ఒక్కదగ్గరికి దెచ్చుకున్నది-

"అవ్వనుదొగ పగడాలంటే నాకు శానాపానం. ఆడిని ఎండలయ జాతరలో కొండ దేవతముందు మెచ్చిమనసిచ్చాను-" అనింది.

కొయదొర రత్తాలు మాటలకు నిలువెల్ల కంపించి" కుఱ్ఱు కొండన్న - ఏంకూసావే కుఱ్ఱ దాన-" అని బిఱ్ఱుగా అంకేసి-

"పగడాలుది సెంచుకొలమే- మనది కోయ కులం- కులంకానోడి యెంటబడితే మనసిగ్గుమంట గలిసిపోతది- యిక ఆడిమొగం ఈ సెనంనుండి సూట్టానికి ఈల్లేదు- కొండదేవత ముందు తప్పు య్యిందని ఒప్పేసుకొని- మన కొలంలోనే ఒక పుంజును మొగడిగా కట్టేసుకో - దానితో నీవు సేసిన అపశారం పోతది" అన్నాడు

కోయదొరమాటలకు రత్తాలు తలొంచలేదు-

"అట్టాగెట్టయితది దొర- ? ఒగడికి మనసిచ్చి యింకొగడిని మొగడిగా కట్టుకోలేను- పగడాలు మనకొలం కాకపోయిన- సిన్నప్పుడు ఆడి అబ్బ అమ్మ- సచ్చిపోతే- గూడానికి దెచ్చి దొరసాని సన్ను సికించి- ఆడిది సెంచుకొలం అన్న సంగతి మరసిపోయి పెంచి పెద్దజేసింది మీరేనని ఒకసారి జెప్పిండ్రు గద దొర- ! ఆడు సిన్నప్పటి నుండి నాతో ఆడిండు- పాడిండు- ఆడి గునం పగడ మస్వంటిగునం- అడిన్నేను వదులుకోలేను- కట్టకుంటే ఆడినే కట్టుకుంట- లేకుంటే వురోసు కుంటా - కాని ఈ తాగుబోతు నాయాల్లను కట్టు కోను-" అనింద

రత్తాలు మాటలకు కోయదొర తోక తొక్కిన తాసుపాములాకె కస్సుమని బుస్సుమన్నాడు.

"ఏం కూసాయే కుఱ్ఱముండ-మన కొండ దేవత రగుతం దాగితే-మన కోయోల్లు కడుపునిండ ఈతకల్లు గుండెనిండ యిప్పపూ సారా తాగుతారే-!! ఇది తప్పంటాయో-ఈయాల్లకాదే మన కొలానికి తాగుడలవాటు - తరతరాల నుండి వుందె!!-మనం కల్లు సారా తాగకపోతే-మన దేవత రగతం తాగటం మానేత్తది-ఈ అప శారం మాటలకు కొండదేవత ముందు సెంప లేసుకో-పగడాలును యిడిసి పెట్టి మన కులపోల్ల నెవరినైనసేత బట్టు-లేకుంటే నీవు సేసిన అప శారం పనికి అమ్మోరికి బలితాను." కోపంతో పండ్లు పటపట కొరుకుతు మల్లోసారి బిఱ్ఱుగా గుఱ్ఱు కొట్టిండు కోయదొర

కోయదొర కోపానికి ఈసారి రత్తాలు బెదర కుండ నిబ్బరంగ నిలబడ్డది- "దొరా! నేను పగడాలును మనస్సులోనే భద్రంగ దాసుకొన్న - అమ్మోరికి నన్ను బలిచ్చిన నా మనసు మాతురం ఆడినుండి దూరం సేయలేరు- పెంచిన పేమను ఆడిమీద మరిసిపోయి కలిసిన మా మనసులను యిడదీయకండి-" అని యేడుకొన్నది రత్తాలు.

రత్తాలు మొండికూతలకు కోయదొర యెండిన కట్టెల్లాకె భగున మండిపోయిండు

"కుఱ్ఱు కొండన్న-బండస్వంటి దీని మొండి తనానికి నాకడుపులో కుయ్యి కుయ్యిమంటుండది- దీన్ని యింటనే అమ్మోరికి బలియ్యండి- బిగ్గరగా అరిసిండు కోయదొర

కోయదొర కూసిన యెంబడే-యమునస్వంటి కోయోలిద్దరొచ్చి రత్తాలును-బరబర కాలికొమ్మోరి ముంగలికి ఈడ్సుకపోయిండు-

ఆళ్ళిద్దరిలో-

ఒకడు గొఱ్ఱెను తెగ్గోసె కసాయిలాకె తన సేతిలోని కత్తితో రత్తాలు తలను ఒక్క యేటుతో తెగేసిండు-

రత్తాలు తలకాయ రబ్బరు సెండులాకె యెగిరి కాలికొమ్మోరి ముంగలపడి దాన్నుండి సిందిన రగుతంతో అమ్మోరి నాలిక తడిసింది-

కులపెద్దల కండ్లు సల్లబడ్డయి-

అమ్మోరి ఆకలి తీరిపోయిందని - రాకసు నస్వంటి కోయదొర అడవి దద్దరిల్లిపోయేటట్టు భయంకరంగ నగసాగిండు.

*

---

షైరోక్టా ? —ఎమ్ ఐ శివన్

